క్లుప్తంగా

సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం



బందారు జైప్రతాప్‌కుమార్

పొందూరు: రాష్ట్రంలోని ఆర్యవైశ్యులకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని వాసవీ గ్లోబల్ స్పిరిచ్యువల్ కౌన్సిల్ గ్లోబల్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి బందారు జైప్రతాప్‌కుమార్ అన్నారు. ఆర్యవైశ్యులైన వెల్లంపల్లి శ్రీనివాస్‌కు విజయవాడ సెంట్రల్, కోలగట్ల వీరభద్రస్వామికి విజయనగరం, అన్న రాంబాబుకు మార్కాపురం నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్యేలుగా పోటీ చేసేందుకు వైఎస్సార్‌సీపీ నుంచి అభ్యర్థులుగా నిర్ణయించడంతో సీఎంకు రుణపడి ఉంటామన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి చైర్మన్‌ను, 15 మంది డైరెక్టర్లను నియమించడంతోపాటు టీటీడీ దేవస్థానంలో బోర్డు మెంబర్లను నియమించిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందని, అందుకు ఆయనకు కృతజ్ఞతగా ఉంటామన్నారు. చిరు వ్యాపారులకు చేయూత ద్వార సాయం చేస్తున్నారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఆర్యవైశ్యులందరూ వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు.

మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం



టెక్కలిపాడులో వైఎస్సార్‌సీపీ నాయకులు

జలుమూరు: మరోసారి సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎంపీపీ వాన గోపి అన్నారు. జోనంకిలో మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. టెక్కలిపాడులో మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, ధర్మాన బువాజీ, బుద్దల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఎన్నికల నియమావళి



మాట్లాడుతున్న జేసీ నవీన్

ఆమదాలవలస రూరల్: ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.నవీన్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో 259 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల విధులు నిర్వహించడానికి సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. 85 ఏళ్లు నిండిన వారికి, ఇంటి నుంచి ఓటు వినియోగంచుకోలేని వారికి హోమ్ ఓటింగ్ విధానం అమలు చేస్తున్నారన్నారు. వీటి కోసం ఏప్రిల్ 22వ తేదీ లోగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిందని, పక్కాగా కోడ్ అమలు చేయాలని అధికారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఏఆర్‌ఓ వేణుగోపాల్, ఎలక్షన్ డీటీ మురళీధర్ నాయక్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి సైనికుల్లా పనిచేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల విజయానికి పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ పిలుపునిచ్చారు. నరసన్నపేటలోని పార్టీ కార్యాలయంలో పోలాకి మండలానికి చెందిన బూత్ కమిటీ సభ్యులతో సోమవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతగా పనిచేయాలన్నారు. సీఎంగా మళ్లీ జగనన్న వస్తే మనకందరికీ గౌరవం లభిస్తుందన్నారు. ప్రధానంగా గ్రామాల్లో మీకూ కూడా పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. గతం కంటే ఎక్కువగా మెజార్టీ తీసుకురావాలంటే ఏం చేయాలి అనే దానిపై దృష్టి పెట్టాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లో సంక్షేమ పథకాలు ఏలా అమలు జరిగాయో ప్రజలకు వివరించాలన్నారు. గతానికి, ప్రస్తుతానికి తేడాను తెలియజేయాలన్నారు. నరసన్నపేటలో మనమే విజయం లక్ష్యంగా ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ముద్దాడ బైరాగినాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ దుంపల భాస్కరరావు, పార్టీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, జేసీఎస్ కన్వీనర్ సత్తిబాబు, పార్టీ నాయకులు చింతాడ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి, సంక్షేమం



సరుబుజ్జిలి: దకరవలసలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- భారీ మెజార్టీతో గెలిపించాలి
- స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం కోరారు. మండలంలోని దకరవలస, సుభద్రాపురం, సూర్యనారాయణపురం గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అర్హతకలిగిన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. ఈ ఐదేళ్లు మనకోసం బటన్ నొక్కిన సీఎం జగన్‌కు మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి ఆయన విజయానికి తోడ్పాటు అందించాలని కోరారు. ఆమదాలవలసను అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. ప్రజల కోసం ఒక్క మంచిపని కూడా చేయనివారు మరలా మీ ముందుకు వస్తారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండి ఓటనే వజ్రాయుధంతో బుద్ధిచెప్పాలన్నారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకట గోపాలసత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ జివి శివానందమూర్తి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ, మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, సర్పంచ్ సురవరపు తిరుపతిరావు, కొత్తకోట ఎంపీటీసీ సభ్యుడు సురవరపు సింహాచలం, బద్రి రామారావు, బాన్న రాము పాల్గొన్నారు.



ఆమదాలవలస రూరల్: పొన్నాంపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న చిరంజీవినాగ్



మెళియాపుట్టి: రాజావీధిలో ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ

వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించండి

ఆమదాలవలస రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న తమ్మినేని సీతారాంను అత్యధిక మెజార్టీలో గెలిపించాలని పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ అన్నారు. మండలంలోని పొన్నాంపేట, ఆనందపురం, చెవ్వాకులపేట గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మనకు మంచి చేసే వారికి మనస్ఫూర్తిగా ఓటు వేయాలన్నారు. మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, సర్పంచ్ చల్ల ఉష, ఎంపీటీసీ కొల్లి యమున, మాజీ ఎంపీటీసీలు కొల్లి శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, పార్టీ నాయకులు చల్లా సింహాచలం, మండల నారాయణరావు, బొడ్డేపల్లి నిరంజన్, బమ్మిడి అచ్యుతరావు, గొంటి కృష్ణ, బెండి గాంధీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేద ప్రజల ముఖ్యమంత్రి మళ్లీ రావాలి..

మెళియాపుట్టి: పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన అందించారని పాతపట్నం ఎమ్మెల్యే తనయుడు రెడ్డి ఓంశ్రీ కృష్ణ అన్నారు. మెళియాపుట్టి మండల కేంద్రంలోని పలు వీధుల్లో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కులం, మతం, వర్గం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఏకైక సీఎం జగన్ అని, మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలన్నారు. పాతపట్నం ప్రజలకు అండగా.. అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతిని మళ్లీ గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బైపోతు ఉదయ్‌కుమార్, పోలాకి జయముని రావు, తాళాబత్తుల ప్రసాద రావు, ఎంపీటీసీ సభ్యుడు పోలాకి జయంతి, పోలాకి తిరుమలరావు, షేక్ సయ్యద్, ఉలాస రవి, మాడుగుల రాజు, మీసాల రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఫ్లాగ్ మార్చ్



వంజంగిలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

ఆమదాలవలస రూరల్: మండలంలోని వంజంగి, కణుగులవలస గ్రామాలు, మున్సిపాల్టీ పరిధిలో మెట్టక్కివలస ప్రాంతాల్లో సీఐ దివాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు, కేంద్ర బలగాలు కలిసి సోమవారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు అన్ని విధాలా సహకరించాలని ప్రజలను కోరారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులకు సహకరించవద్దని ప్రజలను కోరారు. ఎన్నికల దృష్ట్యా ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్‌ఐ కె.వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం జగన్ వెంటే జనాలు

- టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మవద్దు
- ఎమ్మెల్యే రెడ్డి శాంతి, వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్



మాట్లాడుతున్న పేరాడ తిలక్

కొత్తూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెంటే జనాలు ఉన్నారని వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. కొత్తూరులో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఈ ఐదేళ్లు జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జిల్లా ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం పథకాలకు నిధులు కేటాయిస్తూ రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధికి సీఎం జగన్ కృషి చేశారన్నారు. జిల్లా అభివృద్ధి చెందలేదని టీడీపీ నాయకులు అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 14 ఏళ్లపాటు చంద్రబాబు పాలించిన సమయంలో ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. నేడు జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేకే టీడీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో 175కు 175 స్థానాలు విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు సారిపల్లి ప్రసాద్, జిల్లా కార్యదర్శి బుర్లె శ్రీనివాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు చింతాడ సూర్యనారాయణ, గ్రామ సచివాలయ మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, జెడ్పీటీసీ కామక భాగ్యవతి, కొత్తూరు, హిరమండలం, ఎల్.ఎన్.పేట, మెళియాపుట్టి, పాతపట్నం నాయకులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి

కొత్తూరు: మేలో జరుగునున్న సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం కోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, పార్టీ ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ పిలునిచ్చారు. కొత్తూరులో మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి, పేరాడ తిలక్ మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వ పాలనలో వంశధార నిర్వాసితులకు చేసిన అన్యాయం చేశారన్నారు. నిర్వాసితులకు అందాల్సిన పరిహారాలు జిల్లాకు చెందిన అచ్చెన్నాయుడు, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు పోటీపడి దోచుకున్నారని విమర్శించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. మాస్ కాపీయింగ్ జరగకుండా స్క్వాడ్‌లు తనిఖీ చేశారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: పాతపట్నం ప్రభుత్వ బ్రిడ్జి (గురుకుల)స్కూల్ వద్ద విద్యార్థులు



హిరమండలం: పరీక్షలు రాసి బయటకు వస్తున్న విద్యార్థులు



మెళియాపుట్టి:చాపర జిల్లా పరిషత్ పాఠశాలలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు



నరసన్నపేట: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లి సహకారంతో పరీక్ష కేంద్రానికి వస్తున్న విభిన్న ప్రతిభావంతుడు



బూర్జ: బూర్జ జెడ్పీహెచ్‌ఎస్‌లో పరీక్షలకు హైజరైన విద్యార్థులు

ఎన్నికల నియమావళి పక్కాగా అమలు



ఎం.అప్పారావు, ఆర్‌ఓ, పాతపట్నం

పాతపట్నం: ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్‌ఓ) ఎం.అప్పారావు పేర్కొన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నికల నియామవళికిపై సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాసినట్లు సోమవారం తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక బృందాలు, కంట్రోల్ రూమ్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రత్యేక బృందాలతోపాటు సెక్టోరియల్ ఆఫీసర్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్, అకౌంట్ టీమ్, వీడియో సర్వేలైన్స్ బృందాలతో నిరంతరం నిఘా ఉంటుందన్నారు. చెక్ పోస్టుల వద్ద పటిష్ట తనిఖీలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, కటౌట్లు, పార్టీ జెండాలు, గోడ మీద రాతలు లాంటివి కనిపిస్తే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో మొత్తం 322 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు. 2,24,000 మంది ఓటర్లు ఉన్నారన్నారు.

ఉప తహసీల్దార్‌గా ప్రవీణ్‌కుమార్



హిరమండలం: మండల ఉప తహసీల్దార్‌గా ప్రవీణ్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఉప తహసీల్దార్‌గా పనిచేసిన వెంకటరమణ పాతపట్నం ఎన్నికల ఉప తహసీల్దార్‌గా డిప్యుటేషన్‌పై వెళ్లారు. పాతపట్నం ఉప తహసీల్దార్‌గా పనిచేసిన ప్రవీణ్‌కుమార్ ఇక్కడకు వచ్చారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రవీణ్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం



ఆమదాలవలస సీఐ దివాకర్

ఆమదాలవలస: సైబర్ నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలని ఆమదాలవలస సీఐ గొంప దివాకర్ సూచించారు. ఆమదాలవలస సర్కిల్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోవద్దన్నారు. బ్యాంకులు ఖాతాలకు సంబంధించిన వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఫోన్ చేసి అడగవన్నారు. ఆన్‌లైన్ లోన్ యాప్‌ల నుంచి లోన్‌లు ఇస్తామని వచ్చే ప్రకటనలు నమ్మవద్దన్నారు. తెలియని యాప్‌ల జోలికి వెళ్లొద్దని సూచించారు.

హెల్మెట్ వినియోగించి ప్రాణాలు కాపాడుకోవాలి..

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వినియోగించాలని సీఐ సూచించారు. ప్రస్తుతం పెరిగిన ట్రాఫిక్ కారణంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువ అయ్యాయని, అలాంటి సమయంలో హెల్మెట్ ధరిస్తే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చన్నారు. ఎన్నికల సమయం ఆసన్నమైనందున ఆమదాలవలస, సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు, ఎల్.ఎన్.పేట ప్రజలంతా తమకు సహకరించాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అందరూ ప్రమత్తంగా ఉండాలని కోరారు. అనుమానిత వ్యక్తులపై సమాచారం అందించాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో పలు సమస్యాత్మక గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి తిరిగి అలెర్ట్ చేస్తున్నామన్నారు.

పరామర్శ..



జ్యోతీశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం: మండలంలోని గొట్ట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు వంజరాపు జ్యోతీశ్వరావు, సర్పంచ్ ఆరుద్ర కుటుంబాన్ని ఎమ్మెల్యే రెడ్డి శాంతి సోమవారం పరామర్శించారు. జ్యోతీశ్వరరావు తండ్రి రామారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రామారావు చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు వి.చిన్నారావు తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఎమ్మెల్యే రెడ్డి శాంతి, శ్రీకుకాళం ఎంపీ అభ్యర్థి తిలక్

ఎల్.ఎన్.పేట: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని, వైఎస్ జగన్‌హన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చెద్దామని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఓ కల్యాణ మండపంలో సోమవారం బూత్ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో వీరు మాట్లాడారు. పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ.. 2019 ఎన్నికల్లో ప్రజలు ఎంతో నమ్మకంగా వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి గెలిపించారన్నారు. సీఎంగా జగన్ అధికారం చేపట్టిన తరువాత అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులందరూ ప్రజల వద్దకు వెళ్లి సీఎం జగన్ పాలనలో పొందిన ఆర్థిక ప్రయోజనాలు తెలియజేయాలన్నారు. వచ్చే ఎన్నికలు రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు ఎంతో కీలకమైనవని, ఈ సంక్షేమ పథకాలు మరింత మెరుగ్గా అందుకోవాలంటే జగనన్నను మరోసారి గెలిపించాలన్నారు. పేరాడ తిలక్ మాట్లాడుతూ ప్రజలకు ఓటు అడిగే హక్కు చంద్రబాబుకు లేదన్నారు. 2014 ఎన్నికల్లో అచరణ సాధ్యం కాని అనేక హామీలు ఇచ్చి గెలిచిన చంద్రబాబు.. అందులో ఆరు హామీలు కూడా నెరవేర్చలేదన్నారు. ప్రజలను మోసం చేసిన చంద్రబాబుకు గత ఎన్నికల్లోనే ప్రజలు బుద్ధి చెప్పారన్నా. ఇప్పుడు కూడా జగనన్న అమలు చేస్తున్న హామీలను మ్యానిఫెస్టోలో పొందుపరిచి సూపర్-6 అని చెప్పుకుంటూ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారన్నారు. ప్రజల వద్దకు ప్రభుత్వ పరిపాలన తీసుకునివచ్చిన ఘనత జగనన్నకు దక్కిందన్నారు. రైతు సంక్షేమం కోసం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి విత్తనాలు, ఎరువులు అందించారన్నారు. జగనన్నకు రైతులందరూ మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ రెడ్డి జ్యోతిలక్ష్మి, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రెడ్డి రామారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పెనుమజ్జి విష్ణుమూర్తి, లక్ష్మీనర్సుపేట, హిరమండలం పీఏసీఎస్ అధ్యక్షులు కొల్ల కృష్ణ, ఎ.వి.సురేష్, మాజీ ఎంపీపీ శిమ్మ సాంబశివరావు, ముగడ జనార్దన, లోచర్ల మల్లేశ్వరరావు, తలమసముద్రం శోభన్‌బాబు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

- ఎంపీపీ ఈశ్వరమ్మ



మాట్లాడుతున్న ఎంపీపీ ఈశ్వరమ్మ

మెళియాపుట్టి: అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ రాణా ఈశ్వరమ్మ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. పలు శాఖల పనితీరు, ప్రజలకు అందుతున్న లబ్ధిని శాఖలవారీగా అధికారులు వివరించారు. ఎంపీపీ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన సమావేశాలలో గుర్తించిన సమస్యలపై తీసుకున్న చర్యలను సభ్యులకు వివరించారు. ఉపాధి హామీలో పనిచేస్తున్న వారికి ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు. వేసవిలో నీటిఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలో అన్ని శాఖలలో ప్రస్తుతం జరుగుతున్న పనితీరును ప్రజాప్రతినిధులకు ఎంపీడీఓ భాస్కరరావు వివరించారు. ఎన్నికల కోడ్ నియమావళిని పాటిస్తూ.. సమావేశం నిర్వహించామని ఆయన తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, వైస్ ఎంపీపీ ఆదినాయుడు, బైపోతు ఉదయ్‌కుమార్, కోప్షన్ సభ్యుడు భాస్కరదాస్, రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ సవర ఈశ్వరమ్మ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మాధవరావు, పాడి అప్పారావు, ఏఓ ధానకర్షుడు, ఎంఈఓ పద్మనాభరావు, మండల పరిషత్ ఏఓ తిరుపతి పట్నాయక్, సీడీపీఓ విమలారాణి, వైద్యులు గ్రీష్మ, పావని, ఏపీఓ రవి, ఏపీఎం లలిత, పలువురు అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

‘మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం’ పూర్తిచేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట: పంచాయతీ స్థాయిలో వైఎస్సార్‌సీపీ నాయకత్వాన్ని ఎన్నికలకు సిద్ధం చేసేందుకు నిర్వహిస్తున్న మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని త్వరగా పూర్తిచేయాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నరసన్నపేట, పోలాకి మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులతో మేం సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని తొందరగా పూర్తి చేయాలని సూచించారు. పంచాయతీలకు వెళ్తున్నప్పుడు మీ దృష్టికి వచ్చిన సమస్యలు తనకు తెలియచేయాలన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఆయా మండల స్థాయి ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, జేసీఎస్ సభ్యులు పంచాయతీలకు వెళ్లి బూత్‌ల వారీగా సమావేశాలు నిర్వహించాలన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రచారం ఎప్పటినుంచే ముమ్మరం చేయాలన్నారు. నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, పోలాకి మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ముద్దాడ బైరాగి నాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, పార్టీ నాయకులు అప్పన్న, పాగోటి రాజారావు, బొబ్బాది ఈశ్వరరావు, సతివాడ రామినాయుడు, ముచ్చ గణేష్, తోట భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.